క్లుప్తంగా

పది పరీక్షా కేంద్రాల తనిఖీ

ముదిగొండ: మండలంలోని బాణాపురం, వల్లబి, ముదిగొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పది పరీక్షా కేంద్రాలను శనివారం ఖమ్మం రూరల్ సీఐ రాజిరెడ్డి, తహసీల్దార్ శిరీషలు వేరు వేరుగా తనిఖీ చేశారు. మండలంలోని 541మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 539మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ ఇందిరాజ్యోతి తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

చింతకాని: మండలంలోని నేరడ గ్రామానికి చెందిన తటుకునూరి శ్రీనివాసాచారికి రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మంకెన రమేష్ శనివారం సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని సొసైటీ డైరెక్టర్ నన్నక కోటయ్య, బీఆర్ఎస్ నాయకులు చెవుల వెంకటప్రసాద్, ఆలస్యం రాములు, బుచ్చాలు, వడ్డెపూడి ముత్తయ్య, కొల్లి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో 'రన్‌ఫర్ జీసస్'



సత్తుపల్లిలో రన్‌ఫర్ జీసస్ నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో 'రన్‌ఫర్ జీసస్'ను నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుంచి పాత సెంటర్ వరకు క్రిస్టియన్స్ జయహో యేసు.. తిరిగి లేచాడు.. యేసు కోరకు పరుగు అంటూ నినాదాలు చేస్తూ పరుగులు తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, డాక్టర్ రాగమయి, వాళ్ల విజయ్‌కుమార్, వరప్రసాద్, యాకోబు, రవికిరణ్, శ్యామ్‌సన్, జాన్‌మార్క్, పింగళి సామేలు, జాన్‌బాబు, మ్యాథ్యూస్, సుధాకర్, కరుణతేజ, యేసుపాదం, జయరాజు, జార్జ్, కుమార్ రాజా, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న దేవగన్నేరు పూలు



పూలమాల అందజేస్తున్న మల్లాది వాసు

మధిర: మధిర ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన దేవ గన్నేరు (టెంపుల్ ట్రీ) చెట్లు శనివారం పుష్పించాయి. తొలిసారిగా పుష్పించిన పూలతో మధిర బంజారా కాలనీ వేంకటేశ్వరస్వామికి మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు అందజేయగా స్వామివారికి అర్చకులు శ్రీనివాసుల అనంత ఆచార్యులు అలంకరించారు. తిరుపతి వేంకటేశ్వర స్వామికి పూజించే పూలలో ఈ పూలను తప్పనిసరిగా ఉంచుతారు.

శ్రీచైతన్య టెక్నో కరికులం విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి విద్యాలయం శ్రీచైతన్య టెక్నో కరికులం విద్యార్థులు ఫిబ్రవరి 12న జరిగిన ఐఎస్‌టీఎస్ఓ లెవల్-2 పరీక్షల్లో ప్రతిభ చూపారు. 6వ తరగతిలో 12 మంది, 7వ తరగతి 21, 8వ తరగతిలో 19, 9వ తరగతిలో 18 మంది, 10వ తరగతిలో ఐదుగురు విద్యార్థులు చొప్పున 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే ఫరీద్ తెలిపారు. విజేతలైన విద్యార్థులకు శనివారం మెడల్స్, సర్టిఫికెట్లు అందించి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.అజిత, డీన్ శివకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యులు.. ప్రాణదాతలు

తల్లాడ: వైద్యులు ప్రాణదాతలని డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాములు అన్నారు. తల్లాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులుగా విశిష్ట సేవలందించి నవ్యకాంత్, జ్యోతిలు ప్రజల మన్ననలను పొందారన్నారు. తల్లాడ ఆస్పత్రిలో పనిచేసి బదిలీపై వెళ్లిన డాక్టర్ నవ్యకాంత్, డాక్టర్ జ్యోతిలను శనివారం రైతు వేదికలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవ్యకాంత్, జ్యోతి, పీహెచ్ఎన్ గీతా భవానిలను పూలమాలలు, శాలువాలతో సన్మానించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో తల్లాడ మండల వైద్యాధికారి రత్నమనోహర్, డాక్టర్ అల్తాఫ్, సీహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పుల్లయ్య, ఫార్మాసిస్టు రవి, రాజేశ్వరీ, వసంతకుమారి, కృష్ణ, సంజయ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కల్లూరు: కల్లూరు గురుకుల పాఠశాలలో చదివి మెడికల్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థినులకు శనివారం పరసా సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పుల్లయ్య జానపాటి షష్మ, కనపర్తి కృష్ణవేణిలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, రిటైర్డ్ ఆర్‌సీఎం పుల్లయ్య, ఉపాధ్యాయులు సోమేశ్వరరావు, నాగరాజు, కృష్ణమూర్తి, పుల్లారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చల్ల చల్లగా..

- జోరుగా కూలర్ల అమ్మకాలు
- మార్కెట్‌లో ఆకట్టుకుంటున్న వెరైటీలు
- ఎండవేడిమితో కొనుగోళ్లు ప్రారంభం
- ఆకాశాన్నంటుతున్న ధరలు

సండే స్పెషల్



దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న కూలర్లు

వైరారూరల్: ఎండ, వేడిమిని తట్టుకునేందుకు ప్రతీ ఒక్కరు ప్రత్యామ్నాయంగా చలువ పందిళ్లు, రేకులపై తాటి ఆకులు కప్పడం వంటి పనులు గతంలో చేసేవారు. నాగరికత, సైన్స్ అండ్ టెక్నాలజీ పెరగడంతో పురాతనంగా వచ్చే పనులకు స్వస్తి పలికారు. ఇప్పుడంతా ఏసీలు, కూలర్లే. ఉన్నతంగా ఎదిగిన కుటుంబాలు ఏసీ అమర్చుకుంటుంటే.. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల వారు కూలర్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో గత కొన్నేళ్లుగా కూలర్లకు గిరాకీ పెరిగింది. ఒక వైపు వర్షాలు కురుస్తూనే ఎండలు కూడా మండడంతో ఉష్ణోగ్రతలు 35 నుంచి 38 డిగ్రీల వరకు నమోదవుతున్న నేపథ్యంలో ఉక్కపోతకు పిల్లలు, వృద్ధులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో చేతిపనివారు కూలర్లను తయారుచేస్తూ.. బీజీగా ఉంటున్నారు. ప్రజలు వేసవి వచ్చిందంటే చల్లదనం కోసం తక్కువ రేటులో మంచి కూలర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు.

మండుతున్న ఎండలు..

ఒక వైపు గత కొన్ని రోజుల నుండి సాయంత్రం పూట ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తుంటే.. మరో వైపు పగలు మొత్తం ఎండ ప్రభావం తీవ్రంగా ఉంది. వర్షం, ఎండలు పోటీ పడుతున్న నేపథ్యంలో.. వాతావరణంలో పలు మార్పులు ఏర్పాడి ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారు. ఎండలు, ఉక్కపోత ప్రభావానికి తాళలేని పల్లె, పట్టణ ప్రజలు కూలర్ల కొనుగోలుపై మక్కువ చూపుతున్నారు. కూలర్లను తమదైన శైలిలో కిటికీలకు ఇతర చోట్ల అమర్చుకుంటూ వాటి వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెట్లు తగ్గిపోవడం ఒక కారణమైతే. మిగిలిన అరకొర చెట్ల కింద సేదతీరుదమనుకున్న ప్రజలకు ఉక్కపోత తప్పడం లేదు. దీంతో మార్కెట్‌లో కూలర్‌లకు డిమాండ్ పెరుగుతోంది. గత 5 నెలల క్రితం కూలర్లు విక్రయించిన ధరలతో పోల్చుకుంటే ప్రస్తుత ధరలు సుమారు 20 నుంచి 40 శాతం పెరిగినట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో పోలీస్తే.. ఈ ఏడాది వేసవి తొందరగానే వచ్చేసింది. ఫిబ్రవరి నుంచే ఎండల తీవ్రత కొద్ది కొద్దిగా పెరుతూ వస్తోంది. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే ఇక ఏప్రిల్ చివరి వారాలు, మే నెలలను తలచుకుని ప్రజలు బెంబేలేత్తుతున్నారు. గడిచిన కొద్ది రోజుల నుంచి మధ్యాహ్నం వేళలో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండ వేడిమికి తట్టుకోలేక ఇంట్లో ఏసీలు, కూలర్లు వేసుకోని చల్లగా సేదతీరుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఫ్యాన్లు ఏమాత్రం సరిపోకపోవడంతో తప్పని స్థితిలో కూలర్లను ఆశ్రయిస్తున్నారు. పేద, ధనిక, అనే బేధం లేకుండా పట్టణం, పల్లె వాసులు కూలర్ల వినియోగానికి ఇష్ట పడుతున్నారు.

సీజన్‌కు వేల సంఖ్యలో విక్రయాలు..

వేసవి వేసవికి ఒక్కో సీజన్‌లో ఒకలా వేల సంఖ్యలో కూలర్లు అమ్ముడవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు కూలర్లు కొనుగోలు మక్కువ చూపి వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి ఎండ తీవ్రను భరించలేక కూలర్లను కొనుగోలు చేస్తున్నారు. అంతేకాకుండా అంతేకాకుండా పలు రకాల శుభకార్యాలకు కట్నకనుకలు, బహుమతుల జాబితాలో కూలర్ చేరుతున్న నేపథ్యంలో.. వేసవి కాలంలో వీటికి అధికంగా డిమాండ్ పెరుగుతోంది. ఇలా ఒక్కొక్కరు రూ. 2,000 నుండి రూ. 15,000 వేల వరకు కూలర్ల కోసం వెచ్చించడం గమనార్హం.

తప్పనిసరి..



వాతావరణం ప్రభావం వలన రాత్రి పూట వర్షాలు, పగలు ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో.. ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఉక్కపోతను తాళలేని పరిస్థితిలో కూలర్లను కొనుగోలు చేయాల్సి వస్తుంది. గతంలో చిన్నపాటి కూలర్లు రూ. 1200 చెల్లిస్తే.. వచ్చేవి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. కూలర్ కొనలంటే రూ. 2,500 చెల్లించాల్సి వస్తుంటే వీటి డిమాండ్ ఎలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు.

– రావూరి రాజు, పాలడుగు

డిమాండ్ పెరిగింది..



గ్రామీణ ప్రాంతాల్లో గతంలో భారీ వృక్షాలు ఉండడం వలన పల్లె ప్రజలు ఆ చెట్ల కింద సేద తీరి అలసటును తీర్చుకునే వారు. కానీ కాలక్రమేనా చెట్లు అంతరిస్తున్న నేపథ్యంలో ప్రజలు పట్టణ ప్రజలే కాకుండా పల్లె ప్రజలు సైతం ఎండి వేడిమిని తాళలేక పోతున్నారు. ఉక్కపోతను భరించలేని ప్రజలు కూలర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. మధ్యతరగతి కుటుంబాలు అధికంగా కూలర్లు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో మార్కెట్‌లో భారీ డిమాండ్ పెరిగింది.

– ఐనాల కనకరత్నం, కేజీ సిరిపురం

అగ్ని ప్రమాదాలను నివారించడమే లక్ష్యం



మధిర: బహుమతులు అందుకున్న విద్యార్థులు

మధిర/సత్తుపల్లిరూరల్: అగ్ని ప్రమాదాలను నివారించడమే ప్రథమ లక్ష్యం అని ఫైర్ ఆఫీసర్ యర్రగుంట వెంకటేశ్వరరావు, సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఫైర్ వారోత్సవాలను పురస్కరించుకొని మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలో, సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు శనివారం ఫైర్ సేఫ్టీ పై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో కంటే భిన్నంగా ప్రస్తుత ఫైర్ ఉద్యోగులు అగ్ని, జల, రోడ్ ప్రమాదాలు జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో వెంటనే ఫైర్ స్టేషన్ నంబర్ 101, 08749 274301, 8712699284కు కాల్ చేసినట్లయితే సిబ్బంది తక్షణమే వచ్చి సేవలు అందిస్తారన్నారు. అనంతరం ప్రతిభ కలిగిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాయికృష్ణమాచార్యులు, ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఫైర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు అంకమ్మ జాతరకు ఏర్పాట్లు



అన్నారుగూడెంలో అంకమ్మ దేవాలయం

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంలో కొలువై ఉన్న అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల జాతర నేడు ఆదివారం అత్యంత వైభవంగా జరగనుందని ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. ఐదు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో నేడు చివరి రోజు కావడంతో అత్యంత వైభవంగా జాతర నిర్వహిస్తారు. దీంతో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకుంటారు. అమ్మవార్ల దర్శన అనంతరం అధిక ప్రభలతో అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రమణ్యేశ్వర శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జాతరలో మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.

బస్వాపురంలో కనకదుర్గమ్మ..

కొణిజర్ల: మండలంలోని బస్వాపురంలో శని, ఆదివారాలల్లో కనకదుర్గమ్మ బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. వందల ఏళ్ల క్రితం చైత్ర శుద్ధ బహుళ తదియ నాడు గ్రామంలో కనకదుర్గ అమ్మవారు వెలిశారని అప్పటి నుంచి ఆనవాయితీగా బోనాల ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి ప్రభలు తయారు చేసుకుని ఊరిలో ఊరేగించారు. గ్రామస్తులు అమ్మవారి దేవాలయం వద్దే బోనాలు వండి అమ్మవారి పురాతన ఆలయంగా పేరొందిన మర్రి చెట్టు మొదల్లో సమర్పిస్తారు. వేడుకల సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

తలంబ్రాలు పంపిణీ




తలంబ్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎం దేవదానం

మధిర: మధిర ఆర్టీసీ డీపోలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముత్యాల తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ఎస్ దేవదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వారి తలంబ్రాలను డిపో లాజిస్టిక్ ఎగ్జిక్యూటివ్ బి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, ఆన్ డ్యూటీ కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఫ్రిజ్ ఏర్పాటు

తల్లాడ: తల్లాడ స్థానిక బస్టాండ్‌లో శనివారం వేసవికాలంలో చల్లని తాగునీరు అందించేందుకు ఫ్రిజ్‌ను తల్లాడ ఎస్సై సురేష్, మధిర డిపో మేనేజర్ దేవదానం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎయిర్ కుర్చీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

'గూడెం' ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు



కల్లూరు నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్లూరు/పెనుబల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తీ నందుగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జరుగు సింగరేణి మహాధర్నాకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో శనివారం కల్లూరు, పెనుబల్లి నుంచి బీఆర్ఎస్ నాయకులు 30 కార్లలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావులు, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, నాయకులు రామకృష్ణ, ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు సూర్యనారాయణ, ప్రసాద్, శ్రీనివాస్, అనూషరెడ్డి, కొండలరావు, రత్నాకర్, శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, మాధవరెడ్డి, మాన్‌సింగ్ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తున్న డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని మార్కెట్ మసీద్‌లో శనివారం రాత్రి రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు డాక్టర్‌మట్టా దయానంద్ ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముందుగా ప్రత్యేక దువ్వాలో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సదర్ ముఖరం హుస్సేన్, ఎండీ కమల్‌పాషా, ఎండీ ముస్తాఫా, రియాజుద్దీన్, రఫీ, ఎండీ షాకీర్, యూనిష్, రహీమ్, ఫ్రకృద్దీన్, అబ్దుల్ మాజిద్, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత

కారేపల్లి: రంజాన్ పండుగను పురస్కరించుకొని.. కారేపల్లిలోని పేద ముస్లింలకు జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ శనివారం రంజాన్ తోఫా (రంజాన్ కానుక.. సరుకులు)ను అందజేశారు. కారేపల్లి జామే మసీద్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జగన్ నాయక్, వీరేందర్, బీఆర్ఎస్ నాయకులు రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అలీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గురువమ్మతల్లి జాతర



కల్యాణ మహోత్సవంలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, తదితరులు

కారేపల్లి: మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో అంగరంగవైభవంగా శ్రీ గురువమ్మ తల్లి జాతర జరిగింది. దీనిలో భాగంగానే శనివారం రాత్రి శ్రీగురువమ్మతల్లి, సర్వారెడ్డిల కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కల్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..

కొణిజర్ల: మండలంలోని రాజ్యాతండా నుంచి పీడబ్ల్యూడీ రోడ్డు వరకు రూ. 1.70 కోట్లు గిరిజన సంక్షేమ శాఖ నిధుల నుంచి చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ శనివారం శంకుస్థాపన చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, జెడ్పీటీసీ కవిత, ఎంపీడీఓ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ విజయ్, తహసీల్దార్ సైదులు, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు చిరంజీవి, శ్రీనివాసరావు, రామారావు, కృష్ణ, సొసైటీ చైర్మన్ రవి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు



బాబాకు పూజలు చేస్తున్న మాజీ మంత్రి తుమ్మల

సత్తుపల్లిరూరల్: మండలంలోని కొత్తూరులోని శ్రీజ్ఞానసాయి దేవాలయంలో మూడురోజుల పాటు నిర్వహించిన పంచమ వార్షికోత్సవ వేడుకలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో సాయిబాబాకు కాగడ హారతి, గంగా గోదావరి జలాలతో పంచామృత అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. రాత్రి పల్లకి సేవ, సాయినాధునికి శేజారతిని శ్రీసద్గురు సాయి తత్వజ్ఞాన మందిర్, ఆలయ అర్చకులు వెల్లటూరి వంశీ శర్మ ఎ.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై సాయిబాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు సన్మానం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు కేశవరెడ్డి, నరేందర్‌రెడ్డి, కేశవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, రాము, నర్సింహారావు, చంద్రరావు, రామ్మోహన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలి

ఏన్కూరు: తెలంగాణలో ఖాళీగా ఉన్న 1.90 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ఆర్ టీపీ వైరా నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ధర్మసోత్ రామ్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో టీ సేవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య బాగా పెరిగిందన్నారు. టీఎస్‌పీఎస్‌ను పకడ్బందీగా నిర్వహించాలని, పేపర్ లీకేజీకి కారణమైన వారిని తొలగించి కొత్తవారిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం వైఎస్ఆర్ టీపీ నాయకులు పాసంగులపాటి రాఘవ, గుమ్మ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు యరమల మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బీఎస్‌లాల్, జకరయ్య, మనోహర్, ఎస్‌కే సైదులు, నర్సింహా పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట నష్టంపై సర్వే

బోనకల్: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను వ్యవసాయాధికారులు సర్వే నిర్వహించారు. ఇటీవల సర్వే చేసిన పొలాలను తిరిగి శనివారం మధిర ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, ఏఓ అబ్బూరి శరత్‌బాబు పరిశీలించారు. వ్యవసాయ విస్తరణాధికారులు సర్వే నిర్వహించి నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాధన, సర్పంచ్ తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.

పెద్దగోపతిలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

కొణిజర్ల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని పెద్దగోపతిలో ఓపెన్ టు ఆల్ మన ఊరు – మన కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 12 నుంచి 14 వరకు పెద్ద గోపతి కాటేపల్లి పెద్ద బసవయ్య ప్రాంగణాలల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ.20,116, ద్వితీయ రూ.15,116, తృతీయ రూ.12,116, నాల్గోవ రూ.8,116, ఐదోవ బహుమతి రూ.6,116 లుగా పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు రూ.500గా నిర్ణయించినట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన దలచిన జట్లు డాకూరి కృష్ణ 70959 59316, నక్కా మహేష్ 80082 36180 లను సంప్రదించాలని తెలిపారు.

జయశంకర్ విగ్రహానికి మరమ్మతు చేయాలి

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని ఎంపీపీఎస్‌లో ఇటీవల ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంపై ఐరన్ రాడ్లు పడడంతో పాడైంది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా.. సింగరేణి కాంట్రాక్టర్, కార్మికుల అజాగ్రత్తతో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి మరమ్మతు చేయాలని శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ముబీనా, రామకృష్ణ, మారేష్, ఆస్మా, సుకూర్, అబ్దుల్లా, కవిత, జాన్సీ, అనీషా, మల్లికార్జునచారి, రాణి డిమాండ్ చేశారు.

వెంకటేశ్వరరావు ఆశయాలు సాధిద్దాం

కొణిజర్ల: పీడిత అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు కానూరి వెంకటేశ్వరరావు అని అరుణోదయ సంస్కృతి సమాఖ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి గద్దం లక్ష్మణ్ అన్నారు. శనివారం మండలంలోని రామనరసయ్య నగర్‌లో కానూరి వెంకటేశ్వరరావు 8వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పలువురు నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు తడికమళ్ల సీతారాములు, శివ, లక్ష్మీనారాయణ, రామారావు, అనంతరామయ్య, సుభద్ర, జ్యోతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ముదిగొండ: మండలంలోని మేడేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పది పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాస్తున్న 131మంది విద్యార్థులకు శనివారం ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ సామినేని రమేష్‌లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బయ్యం రమేష్, సొసైటీ డైరెక్టర్ పోటు ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడాకారిణికి సన్మానం

కల్లూరు రూరల్: అంతర్జాతీయ క్రికెట్‌కు ఎంపికైన కల్లూరు మండలం కొర్లగూడెంకు చెందిన క్రీడాకారిణి మమతకు శనివారం కల్లూరులో బిల్డింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు నర్సింహారావు, ఉపాధ్యక్షుడు ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.మహబూబ్ అలీ, కోశాధికారి రవి, గౌరవ సలహాదారుడు ఎండీ హనీఫ్, పిచ్చిరెడ్డి, షేక్ జాని, రాము, కోటేశ్వరరావు సురేష్ పాల్గొన్నారు.

మోదీ పర్యటనను నిరసిస్తూ ఆందోళన



వైరాలో నిరసన తెలుపుతున్న సీపీఎం శ్రేణులు



మధిర: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వామపక్షాల నాయకులు



సత్తుపల్లిటౌన్: రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

మధిర/ వైరా/ సత్తుపల్లిటౌన్/ సత్తుపల్లిరూరల్: ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు, జేవీఆర్ ఓసీ కార్మికులు శుక్రవారం నిరసన, ప్రదర్శనలు నిర్వహించారు. మోదీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. శనివారం మధిరలోని స్థానిక ఆర్వీ కాంప్లెక్స్ సెంటర్ వద్ద, వైరాలోని ప్రధాన సెంటర్‌లో, సత్తుపల్లిలో కలప్తరు సెంటర్‌లో, సత్తుపల్లి రూరల్ జేవీఆర్ ఓసీలో వామపక్ష పార్టీల నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మలను దహనం చేశారు. అనంతరం వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణకు అన్యాయం చేస్తున్న మోదీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా బీజేపీ ఇచ్చిన విభజన హామీలను అమలు చేయాలన్నారు. గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయటంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల సవతితల్లి ప్రేమ చూపుతుందన్నారు. సింగరేణి గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ దారా భీమయ్య ఆధ్వర్యంలో జేవీఆర్ ఓసీ ఎస్ఓఎం బంగారు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాలల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, మోరంపూడి పాండురంగారావు, సీపీఎం జిల్లా నాయకులు చింతనిప్పు చలపతిరావు, సుంకర సుధాకర్, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహనరావు, సీతారాములు, రామకృష్ణ, చిన్నా, శివాజీ, హరిచంద్, కొలికపోగు సర్వేశ్వరరావు, బాజీ, వలీ, వెంకటేశ్వరరావు, నాగుల్‌మీరా, రమేష్, కుమార్, కిరణ్, బాబు, జిలానీ, చంద్రం, సుధాకర్, నర్సింహారావు, కె.వెంకటేశ్వర్లు, వీరభద్రం, మధు, కుమారస్వామి, రామ్‌చందర్, శేఖర్, వైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు, సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు, సీపీఎం నాయకులు పడకంటి మురళి, దొర్నాల విజయ్, రాధాకృష్ణ, మండల కమిటీ సభ్యులు పూట్ల శంకర్ రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు, అజయ్, సీపీఐ నాయకులు మంగళగిరి రామాంజనేయులు, చెరుకూరి వెంకటేశ్వరరావు, శ్రీను యాదవ్, భద్రం తదితరులు పాల్గొన్నారు.